పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 8 నవంబర్ 2026 పేజీలు : 8

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యలపరిష్కారానికి అధికారులు

చొరవ చూపాలి

మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా మండలం కంజర్ గ్రామ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కార విషయంపై లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.

రిమ్స్ ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలేటర్ల చోరీ కేసు ఛేదించిన పోలీసులు



టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ – నాలుగు వెంటిలేటర్లు స్వాధీనం

ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్

రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలు రికవరీ

చోరీ చేసిన వైద్య పరికరాలను కొనుగోలు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్

ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారికి మరో అవకాశం



ఎన్యుమరేషన్ ఫారం సమర్పించి ఓటు హక్కును పున రుద్ధరించుకోవాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్



ఆదివాసీ సంస్కృతికి ప్రతీక గుస్సాడీ--దండారీ

సంప్రదాయ నృత్యంలో సందడి చేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

--నీటి పరిరక్షణ, ఉన్నత విద్యపై యువతకు దిశానిర్దేశం

నేరడిగొండ, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):గుస్సాడీ, దండారీ నృత్యాలు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ఈ అపురూప కళారూపాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు అన్నారు.నేరడిగొండ మండలంలోని గుత్పల గ్రామంలో శనివారం నిర్వహించిన గుస్సాడీ--దండారీ సంప్రదాయ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న సోయం బాపూరావుకు ఆదివాసీలు సంప్రదాయ గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా గుస్సాడీ కళాకారులతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తూ సందడి చేశారు. దీంతో కళాకారులు, గ్రామస్తుల్లో ఉత్సాహం నెలకొంది.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని,



వృథాను అరికట్టి నీటి వనరులను సంరక్షించాలని సూచించారు. ఆదివాసీ యువత విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. గుస్సాడీ, దండారీ వంటి సంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు వేడుకల నిర్వహణకు షెడ్ల నిర్మాణంతో




పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ కళాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ భీమ్‌రావు, మహాజన్ పూర్కా జైతు, దేవరీ సిడం హన్మంత్, సర్పంచ్ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ప్రఫుల్ రెడ్డి, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్సంగ్ తానాజీ, కనక తులసీరామ్, మోహన్‌రావుతో పాటు గ్రామ పెద్దలు, ఆదివాసీ మహిళలు, యువత, గుస్సాడీ కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి







మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా మండలం కంజర్ గ్రామ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కార విషయంపై లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి వివరాలు క్షుప్తంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల వివరాలన్నీ పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు.

మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:

మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అవసరమైతే దరఖాస్తులను పై స్థాయికి పంపాలని తెలిపారు. మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియను సమీక్షించారు. భూముల రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట మాధవ రావు, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్ సరిత, ఎంపిడివో వనజ, ఇతర



అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాగమల్యాల్‌లో ఘనంగా ఆదివాసీల దండారి ఉత్సవాలు!

- అంబరాన్నంటిన సంస్కృతి, సంప్రదాయాల సంబరాలు
- ఉత్సాహంగా పాల్గొన్న సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, ప్రజలు





నేరడిగొండ నవంబర్ 07(ప్రజాజ్యోతి):ఆదివాసీల ఆచారాలు, సనాతన సంస్కృతికి ప్రతీకగా నిలిచే చారిత్రక దండారి (గుస్సాడి) ఉత్సవాలు నాగమల్యాల్ గ్రామంలో అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. ప్రకృతి మాతను ఆరాధిస్తూ, గిరిజన జీవన విధానాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.ఈ వేడుకల్లో నాగమల్యాల్ సర్పంచ్ గోడం నందిని అమృత్, లఖంపూర్ సర్పంచ్ సేడ్మాకి సుజాత గంగాధర్, పీచర సర్పంచ్ బైరి రాజేందర్, నాగమల్యాల్ పటేల్ కోవా గంగారాం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు ఆయా గ్రామాల దేవరీలు, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.

భావితరాలకు సాంస్కృతిక వారసత్వం:

ఆదివాసీల అరుదైన ఆచారాలు, విశిష్ట సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించడంలో దండారి-గుస్సాడి ఉత్సవాలు ఎంతో ప్రత్యేకమైనవని ఈ సందర్భంగా అతిథులు కొనియాడారు. డప్పు చప్పుళ్లు, గుస్సాడి నృత్యాలు, సంప్రదాయ వస్త్రధారణతో గ్రామమంతా కోలాహలంగా మారింది. గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలు స్థానికులను, సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

దండారి గుస్సాడి వేడుకల్లో ఎంపీ గోడం. నగేష్

సోనాల, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):సోనాల మండలం లోని మామిడిగూడ గ్రామస్తులు ఎంపీ కి , సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. గుస్సాడి దండారి నృత్యాలు, మహిళల గోండి నృత్యాలు, కోలాటాలతో గిరిజన సంస్కృతిని ప్రదర్శించారు. ఎంపీ ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పటేల్ తమ ఊరి సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, గ్రామానికి రోడ్డు మరియు ఇతర మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటిపల్లి రాజు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీ.వీ.రమణ, ప్రస్తుత మెంబర్ రాజేశ్వర్ రెడ్డి, కదం ప్రశాంత్, మెస్రం భూమన్న, జాదవ్ రమేష్, బోరె రవీందర్, బీజేపీ మండల అధ్యక్షులు విష్ణు పాటిల్, దిశా డైరెక్టర్ పెందూర్



తుల్సిరాం, ఎట్టం రాములు యాదవ్, అడ్వకేట్ జుగాదిరావు, గ్రామ పటేల్, సర్మేడి, కటోడ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు కుంటలో ఆదివాసులు గుస్సాడి సంబరాలు

ఖానాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)ఖానాపూర్ మండలం అడవి సారంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లేడు కుంట గ్రామంలో ఆదివాసి దండారి గుస్సాడీ ఉత్సవాల్లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నంది రామయ్య ప్రముఖ అడ్వకేట్ ఎం వెంకట మహేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు అతిథులు సాంప్రదా య గుస్సాడీ నృత్యం లో పాల్గొని ఆదివాసి కళాకారులతో కలిసి అడుగులు వేశారు అనంతరం సర్పంచ్ అంకుశరావు మిద్ద చింత గ్రామ పటేల్ మాణిక్ రావులకు సన్మానం చేయడం జరిగింది ప్రతి ఏటా దీపావళి రోజుల్లో జరుపుకునే ఆదివాసుల దండారి గుస్సాడి నృత్య లా సంబరాలకు



ప్రోత్సాహంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున 15వెల రూపాయల పారిపోషకం చెల్లిస్తారు

కేజీబీవీలో మిన్నంటిన 'స్కౌట్స్ అండ్ గైడ్స్' దినోత్సవ వేడుకలు



నేరడిగొండ, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 77వ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గైడ్ విద్యార్థినులు పూర్తి యూనిఫామ్‌లో క్రమశిక్షణతో హాజరై వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు ఘనంగా పతాకావిష్కరణ నిర్వహించి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆశయాలు, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను చాటిచెప్పారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రజిత, కార్యక్రమ నిర్వాహకురాలు, పీఈటీ స్నేహ, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

పదేళ్లుగా సేవా బాటలో.. బాధ్యతల కోసం ఎదురుచూపు!

-రెడ్‌క్రాస్‌లో నియోజకవర్గ స్థాయి కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించాలి

-- కలెక్టర్ రాజర్షి షాను కోరిన కిరణ్ కుమార్ రెడ్డి



నేరడిగొండ నవంబర్ 07 (ప్రజా జ్యోతి): గడిచిన పదేళ్లుగా ఆదిలాబాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ టీమ్‌తో కలిసి జిల్లావ్యాప్తంగా అనేక సామాజిక, మానవతా దృక్పథంతో కూడిన సేవా కార్యక్రమాలు అందించానని, తన సేవలను గుర్తించి రెడ్ క్రాస్ సొసైటీలో నియోజకవర్గ స్థాయి కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించాలని నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన కుంట కిరణ్ కుమార్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రక్తదాన శిబిరాలు నిర్వహించినా తమ బృందం ముందు వరుసలో ఉండి విజయవంతం చేసిందని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రికి నిత్యం వివిధ గిరిజన గూడాల నుండి వచ్చే గర్భిణులు, అత్యవసర రోగులకు రక్తం అందించి ఎన్నో ప్రాణాలను కాపాడామని పేర్కొన్నారు. సేవా రంగంలో తాము అందించిన అద్భుత సేవలకు గాను అప్పటి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు గుర్తుచేశారు. ముఖ్యంగా కోవిడ్ క్లిష్ట సమయంలో హైదరాబాద్ నుండి తమ స్వగ్రామాలకు కాలినడకన వెళ్లే వలస కూలీలకు నేరడిగొండ టోల్ ప్లాజా నుండి పిప్పర్‌వాడ టోల్ ప్లాజా వరకు నిరంతరం భోజన సదుపాయాలు కల్పించామని వివరించారు. అలాగే ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల పరిధిలోని బుర్కి, మంగ్లీ, గాంధారి వంటి మారుమూల గిరిజన గూడేలలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అండగా నిలిచామని తెలిపారు.తనకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో నియోజకవర్గ స్థాయి బాధ్యతలు అప్పగిస్తే మరిన్ని విస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు చేపడతానని, కావున కలెక్టర్ రాజర్షి షా స్పందించి తగిన అవకాశం కల్పించాలని కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

12 ఏళ్లు నరకయాతన.. మృత్యువును జయించిన గోపాల్..!

అప్పుల ఊబిలో కుటుంబం

–ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు



జన్నారం,నవంబర్7(ప్రజాజ్యోతి)మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన సేపూరి గోపాల్ గత 12 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో నరకయాతన అనుభవిస్తున్నారు. కుటుంబాన్ని పోషించుకోవాలనే ఆశతో గల్ఫ్ దేశమైన మస్కట్‌కు వెళ్లి పనిచేసిన ఆయన, అక్కడ అధిక పని ఒత్తిడి, తాగునీటి సమస్యలు తదితర కారణాలతో కిడ్నీ వ్యాధి బారిన పడ్డారు. 2014 నుంచి 2020 వరకు ప్రతి నెల సుమారు రూ.10 వేల విలువైన మందులు వాడుతూ చికిత్స పొందారు. అయినప్పటికీ వ్యాధి తీవ్రం కావడంతో 2020 నుంచి 2026 వరకు ప్రతిరోజూ డయాలసిస్‌పై ఆధారపడి జీవనం సాగించారు. కిడ్నీ మార్పిడి కోసం 2023లో జీవన్‌దాన్ పథకంలో నమోదు చేసుకోగా, ఎట్టకేలకు 2026 అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది.ఒకవైపు ప్రాణాలు నిలుపుకోవడానికి పోరాటం,మరోవైపు కుటుంబ పోషణ, ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం ఆ కుటుంబం ఎన్నో కష్టాలు ఎదుర్కొంది. అప్పులు చేసి జీవనం సాగిస్తున్న గోపాల్, 2022లో చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకొని దానిపైనే కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.కిడ్నీ మార్పిడితో గోపాల్‌కు కొత్త జీవితం లభించినప్పటికీ,ఆర్థికంగా ఆ కుటుంబం ఇంకా కోలుకోలేని పరిస్థితిలో ఉంది. చికిత్సకు చేసిన అప్పులు, ప్రస్తుత వైద్య ఖర్చులు ఆ కుటుంబానికి భారంగా మారాయి. ఈ క్లిష్ట సమయంలో దాతల సహకారం ఆ కుటుంబానికి ఎంతో అవసరం.మానవత్వం ఉన్న దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు,గల్ఫ్ ప్రవాస భారతీయులు, దాతృత్వ హృదయాలు కలిగిన ప్రతి ఒక్కరూ స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నారు.మీరు అందించే ఆర్థిక సహాయం గోపాల్ కుటుంబానికి ఎంతో విలువైన సహాయం. మీ చిన్న చేయూత ఒక నిరుపేద కుటుంబానికి పెద్ద భరోసా కాగలదు.ఆర్థిక సహాయం అందచేయలనుకునే వారు ఫోన్ పే/ గూగుల్ పే 9999753990

రద్దీ కూడళ్లలో రక్షణ కరువు!

నస్పూర్ నవంబర్07(ప్రజాజ్యోతి)నగరం విస్తరిస్తోంది.. వాహనాల సంఖ్య పెరుగుతోంది.. ప్రజల రాకపోకలు రెట్టింపవుతున్నాయి. కానీ అందుకు అనుగుణంగా రహదారి భద్రతా ఏర్పాట్లు మాత్రం కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్,సీసీ కార్నర్ జంక్షన్ల పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ నిర్వహణ సవాలుగా మారుతోంది.పాదచారులు రోడ్డు దాటేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు.



--ప్రమాదాలు హెచ్చరిస్తున్నా మార్పు ఏది?

ఇటీవల నస్పూర్ గేట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోవడం స్థానిక ప్రజలను కలచివేసింది.ఈ విషాద ఘటన రహదారి భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది.ప్రమాదాలకు కారణాలను సమగ్రంగా పరిశీలించి,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

--వాహనాల వేగానికి అడ్డుకట్ట వేసేదెవరు?

జంక్షన్ల వద్ద సిగ్నల్స్ లేకపోవడం, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు తగినంతగా లేకపోవడం వల్ల వాహనదారులు తమ ఇష్టానుసారంగా ముందుకు వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు పాదచారుల భద్రతకు కూడా కొంత మేర రక్షణ కల్పించే అవకాశం ఉంటుంది.

--శాఖల మధ్య సమన్వయం ఎక్కడ?

ట్రాఫిక్ పోలీస్ శాఖ,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా జంక్షన్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలి.సిగ్నల్స్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిధుల కేటాయింపు,పనుల ప్రారంభానికి కార్యాచరణ రూపొందించాలి కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించడం కాకుండా ముందస్తు భద్రతా చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

--ప్రజల డిమాండ్.. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు!

నస్పూర్ జంక్షన్,సీసీ కార్నర్ జంక్షన్లలో వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రమాద హెచ్చరికలను విస్మరించకుండా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణ భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు విలువైనవే అయితే రహదారి భద్రతా చర్యలకు ఇంకా ఆలస్యం ఎందుకు? ఈ ప్రశ్నకు సంబంధిత శాఖల అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

కామన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



జన్నారం,నవంబర్7(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందు నాయక్ ఆధ్వర్యంలో కామన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొత్తపెల్లి రామన్న, అధ్యక్షులు గా కామెర పోచయ్య, ఉపాధ్యక్షులుగా కందుకూరి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కత్తెరపాక రాజేష్, కార్యదర్శులుగా వంగల శేఖర్, జునుగురు వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా తోకల అశోక్, సోషల్ మీడియాగా పేరం శేఖర్, జునుగురి కిరణ్, సలహాదారు లుగా అచ్చే వెంకన్న, మునిగేలా భాస్కర్, గంధం చిన్నయ్య, తాళ్ల పెల్లి రాజేష్, గంధం గంగన్న ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అలీఖాన్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల మాణిక్యం, గొర్రె మహేష్ యాదవ్, మండల నాయకులు మచ్చ శంకరయ్య, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోడిజుట్టు రాజన్న, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల కోర్సులు..

దరఖాస్తులకు ఆహ్వానం



మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): మహిళా సాధికారతే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ అందించనున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది కూడా టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు . ఈ శిక్షణ ద్వారా మహిళలు ఆయా రంగాల్లో పూర్తి స్థాయి నైపుణ్యాన్ని సాధించి, అనంతరం స్వయం ఉపాధి పొందడంతో పాటు సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు స్థానిక మహిళలు, యువతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం ఏడో తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల వారు నవంబర్ 23, 2026వ తేదీలోపు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. గతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏదైనా కోర్సులో శిక్షణ పొందిన వారు అదే కోర్సులో తిరిగి చేరేందుకు అవకాశం లేదని, ఒకసారి ఒకే కోర్సులో శిక్షణ పొందేందుకు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ కోరారు.

ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చింతగూడ రైతులకు అవగాహన సదస్సు

జన్నారం,నవంబర్7(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని చింతగూడ రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉద్యాన పంటల్లో మరియు ఆయిల్ పామ్ లో ఎలినినో ప్రభావం మరియు వాటి నివారణా చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులలో భూగర్భ జల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని మరియు వాతావరణంలో సాపేక్ష ఆర్ద్రత (ఆర్. హెచ్) తగ్గుతుందని తెలిపారు. దీనివల్ల వాతావరణం లో ఆశ్రయమైన తేమ కొరత ఏర్పడుతుందన్నారు. ఇలా ఆయిల్ పామ్ సాగుపై ఎల్ నినో ప్రభావం మరియు నివారణ చర్యలపై రైతులకు వివరంగా తెలిపారు.ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఉద్యాన అధికారి కె. సహజ ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అంతేకాకుండా



ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీలను రైతులు వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ నాసాని రాజన్న, గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్, ఉద్యాన శాఖ అధికారిణి కె. సహజ, కె.వి.కె శాస్త్రవేత్తలు మహేష్, సాధ్వి, మండల వ్యవసాయ అధికారి వీరన్న, ఏఈఓ రమేష్, హెచ్ ఈ ఓ రాణి, ఎఫ్ ఇ ఎస్ మాట్రిక్స్ ప్రతినిధులు సురేందర్, కవిత, శ్రీకాంత్, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో దెబ్బకు రైతు విలవిల.. కేంద్రం చోద్యం చూస్తుందా?

కరువు కోరల్లో వ్యవసాయం.. రాష్ట్రాల నివేదికలపై కేంద్రం నిర్ణయాలేవి?

సోన్, నవంబర్ 7,(ప్రజా జ్యోతి):ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక అన్నదాతలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారాన్ని మోపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ముందస్తు ప్రణాళికలు ఎక్కడ?


ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో అసాధారణ మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయన్న వాతావరణ అంచనాలు వ్యవసాయ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి రైతులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. పంటల సాగు విధానాల్లో మార్పులు, నీటి వనరుల సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం వంటి చర్యలు చేపట్టాలి.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించడంతోపాటు రైతులకు అవసరమైన విత్తనాలు, సాగునీరు, సాంకేతిక సలహాలు అందించాలి. అయితే సమీక్షా సమావేశాలు, ప్రకటనలకే పరిమితమైతే క్షేత్రస్థాయిలో రైతులకు ప్రయోజనం ఎలా కలుగుతుందన్నది ప్రశ్న

రాష్ట్రాల నివేదికలు.. కేంద్రం నిర్ణయాలేవి?

తెలంగాణలో 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించి, సుమారు రూ.30 వేల కోట్ల ఆర్థిక సాయం కోరినట్లు సమాచారం వెల్లడిస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రానికి నివేదికలు పంపినప్పటికీ, రైతులకు పరిహారం అందించే విషయంలో స్పష్టమైన కార్యాచరణ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కరువు పరిస్థితుల్లో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతోపాటు పంటల బీమా, రుణాల చెల్లింపుల్లో వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉంది. నష్టపోయిన రైతులను గుర్తించి అర్హులందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.

పేదలపై ధరల భారం.. ఉపశమనం ఎప్పుడు?

వ్యవసాయ సంక్షోభం రైతులకే పరిమితం కావడం లేదు. పంటల



దిగుబడులు తగ్గితే ఆహార ధాన్యాల సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. ఫలితంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యుల కుటుంబ బడ్జెట్‌పై భారం పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పేదలకు సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు అందించేందుకు కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టాలి.

ప్రకటనలు కాదు.. కార్యాచరణ కావాలి!

ప్రకృతి ప్రకోపానికి రైతు బలికాకుండా ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. రాష్ట్రాలు పంపిన నివేదికలను పరిశీలించి నష్టాల అంచనాలకు అనుగుణంగా ఆర్థిక సాయం ప్రకటించాలి. వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు చేయాలి. రైతు నష్టపోతే దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం పడుతుందన్న విషయాన్ని పాలకులు గుర్తించాలి.అన్నదాతకు భరోసా కల్పించే నిర్ణయాలు కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో అమలైనప్పుడే వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుంది. రైతుల కన్నీళ్లు తుడిచే కార్యాచరణ కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.

మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్



జన్నారం,నవంబర్7(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని తపాలా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నైనాల తిరుపతి 20 రోజుల క్రితం పాము కాటుకు గురై చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శనివారం రోజున ఖానాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా శ్యామ్ నాయక్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.అధైర్య పడవద్దని,ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని సూచించారు.ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ తదితరులు ఉన్నారు.

జన్నారంలో 16వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ

ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పించాలి

– డి ఆర్ డి ఓ .కిషన్





జన్నారం,నవంబర్ 7(ప్రజాజ్యోతి)జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఉపాధి హామీ పథకంలో 16వ విడత ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక ను నిర్వహించారు.ఈ సందర్భంగా తనిఖీ వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం ఉపాధి పనులు – 347, వేతనాల ఖర్చు – రూ. 5.59 కోట్లు, సామగ్రి ఖర్చు – రూ. 35 లక్షలు,అందులో పంచాయతీ రాజ్ పనులు – 132, వేతనాలు – రూ. 39 వేలు, సామగ్రి ఖర్చు – రూ. 7.38 కోట్లు. ఫారెస్ట్ పనులు – 6, వేతనాలు – రూ. 2.87 లక్షలు, సామగ్రి ఖర్చు – రూ. 1.90 లక్షలు గా వెల్లడించారు.పెన్షన్లను కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని హెచ్చరిస్తూ, నిర్లక్ష్యం వహించిన వారికి రూ. 12,500/– జరిమానా విధించారు.ఈ ఆడిట్ ను ఉద్దేశించి డి ఆర్ డి ఓ కిషన్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పించాలని, అలాగే ప్రతి పని ప్రదేశంలో విబి జిరాంజీ కింద నేమ్ బోర్డులు విధిగా పెట్టించాలని ఆదేశించారు. మొక్కల ను పెట్టడమే కాకుండా సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలియజేశారు.ఎలినినో ప్రభావం తట్టుకునే విధంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతుకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట నిర్మించాలని తెలియజేశారు.ఈ ప్రజావేదికలో ప్రిసైడింగ్ అధికారి ఎస్. కిషన్, అడిషనల్ పీడీ మోహన్, అంబుడ్స్ పర్సన్ శివరాం, విజిలెన్స్ అధికారి కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, ఎస్ఆర్పి నాగరాజు మరియు తనిఖీ బృందంతో పాటు ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, ఏపీవో రవీందర్ మరియు పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగ అదే.. పద్ధతులే మారాయి!

మంచిర్యాలరూరల్ నవంబర్07(ప్రజాజ్యోతి) ఒకప్పుడు దీపావళి అంటే కుటుంబ సభ్యుల మధ్య ఆనందాలు,ఆత్మీయ పలకరింపులు, మట్టి ప్రమిదల వెలుగులు,ఇంట్లో తయారుచేసే పిండివంటలు,పిల్లల కేరింతలు గుర్తుకొచ్చేవి.కానీ నేటి ఆధునిక కాలంలో దీపావళి రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. కాలానుగుణంగా పండుగ జరుపుకునే విధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సాంకేతికత పెరిగిన కొద్దీ పండుగలో ఆధునికత పెరుగుతున్నప్పటికీ పాతకాలపు ఆప్యాయతలు, సంప్రదాయాలు ఎంతవరకు మిగిలాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

--మట్టి ప్రమిదల స్థానంలో ఎల్ఈడీ దీపాలు!

పూర్వం దీపావళి వచ్చిందంటే వారం రోజుల ముందుగానే ఇళ్లను శుభ్రం చేసుకుని,మట్టి ప్రమిదలు కొనుగోలు చేసి,నూనె పోసి దీపాలు వెలిగించేవారు.ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి,దీపాలతో అలంకరించేవారు.నేడు ఆస్థానాన్ని విద్యుత్ దీపాల అలంకరణలు,ఎల్ఈడీ లైట్లు,వివిధ రకాల డెకరేషన్ వస్తువులు ఆక్రమించాయి.

--ఇంట్లో పిండివంటల నుంచి ఆన్లైన్ స్వీట్ల వరకు!

ఒకప్పుడు పండుగకు ఇంట్లోనే అరిసెలు,గారెలు, బూరెలు,ఇతర సంప్రదాయ పిండివంటలు తయారుచేసేవారు. కుటుంబ సభ్యులంతా కలిసి వాటిని తయారుచేసుకోవడం ఒక ప్రత్యేకమైన ఆనందం.ప్రస్తుతం చాలామంది స్వీట్స్ షాపులు,బేకరీలు,ఆన్లైన్ ఆర్డర్లపై ఆధారపడుతున్నారు. దీంతో సంప్రదాయ వంటకాల తయారీ క్రమంగా తగ్గుతోంది.

--బాణసంచా సందడి నుంచి పర్యావరణ స్పృహ వరకు!

గతంలో దీపావళి అంటే పిల్లలకు బాణసంచా కాల్చడమే ప్రధాన ఆకర్షణగా ఉండేది. చిచ్చుబుడ్లు, భూచక్రాలు, కాకరపువ్వొత్తులు తారాజువ్వలతో వీధులన్నీ సందడిగా మారేవి. ప్రస్తుతం వాయు కాలుష్యం,శబ్ద కాలుష్యం, ప్రజారోగ్యంపై అవగాహన పెరుగుతోంది. పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలనే ప్రచారాలు కూడా ఊపందుకుంటున్నాయి. 2026లోనూ గ్రీన్ దీపావళి కార్యక్రమాల ద్వారా బాణసంచాకు దూరంగా ఉండాలని పర్యావరణ సంస్థలు పిలుపునిస్తున్నాయి.

--బంధుమిత్రుల పలకరింపుల మరచి వాట్సాప్ శు భాకాంక్షలతో స్వస్తి !

పూర్వం దీపావళి పండుగ సందర్భంగా బంధువులు స్నేహితులు, పొరుగువారిని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసేవారు. స్వీట్లు పంచుకుని ఆత్మీయతను చాటుకునేవారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో వాట్సాప్ సందేశాలు,ఫొటోలు,వీడియోలతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.దూరాలు తగ్గినప్పటికీ ప్రత్యక్ష పలకరింపులు తగ్గుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పండుగ ఆనందం కంటే ఆర్థిక భారం ఎక్కువైందా?

ఒకప్పుడు పరిమిత ఖర్చులతో కుటుంబమంతా కలిసి దీపావళి జరుపుకునేవారు. నేడు కొత్త దుస్తులు, బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు, బహుమతులు అలంకరణలు, బాణసంచా కొనుగోళ్లతో ఖర్చులు పెరుగుతున్నాయి. 2026 పండుగ వినియోగదారులపై వెలువడిన ఒక నివేదిక ప్రకారం చాలామంది గతంతో పోలిస్తే ఈ ఏడాది ఎక్కువ ఖర్చు చేయాలని భావిస్తున్నారు.

--మార్పు సహజమే.. సంప్రదాయాలను మరవడం తగునా?

కాలం మారుతుంది.. మనుషుల జీవనశైలి మారుతుంది.. పండుగలు జరుపుకునే విధానాలు కూడామారుతాయి.ఆధునిక సాంకేతికతను స్వాగతించడంలో తప్పులేదు.కానీ పండుగ వెనుక ఉన్న అసలైన ఆత్మీయత,కుటుంబ బంధాలు, సంప్రదాయాలు కనుమరుగుకాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. దీపావళి అంటే కేవలం ఇంటిని విద్యుత్ దీపాలతో అలంకరించడం,ఖరీదైన దుస్తులు ధరించడం, బాణసంచా కాల్చడం మాత్రమే కాదు. మనసుల్లోని చీకటిని తొలగించి,కుటుంబాల్లో ఆనందాన్ని నింపి, సమాజంలో ప్రేమానురాగాలను పంచుకోవడమే అసలైన దీపావళి సందేశం.నాడు మట్టి ప్రమిదల్లో వెలిగిన దీపాలు నేడు విద్యుత్ కాంతులుగా మారినా.. మనుషుల మధ్య అనుబంధాల వెలుగు మాత్రం ఎప్పటికీ తగ్గకూడదు.అదే నిజమైన దీపావళి!

కోడల్ పెన్ దేవతను కొలిచే వేళ వినూత్న సాంప్రదాయం





ఆదిలాబాద్ గ్రా మీణ మండలం లోని పందిరి లోది గ్రామంలో గిరిజనులు కోడ ల్ పెన్ దేవత ను కొలిచే వేళ వినూత్న సంప్ర దాయాన్ని పాటి స్తున్నారు. గ్రా మ పటేల్ సేకు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ఈ పూజల్లో ఎలాంటి కృత్రిమ పెయింటిం గ్స్ వాడకుండా, అడవిలో లభించే సహజ సిద్ధమైన రంగులను, ప్రత్యేక చెట్ల నుండి సేకరించిన సహజమైన బంకను రంగు కాగి తాలు ఉపయోగించి దేవతకు మరియు సంప్రదాయ వస్తువులకు రంగులు అద్దుతూ తమ ప్రాచీన సాంస్కృతిక విశిష్టతను చాటుకుంటున్నారు.

రైతు గర్జన సభను విజయవంతంచెయ్యాలి

ప్రత్యేక సమావేశంలో

ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్



నవంబర్ 7 (ప్రజా జ్యోతి) ఈనెల 11 నిర్మల్ జిల్లాలో జరిగే రైతు గర్జన సమావేశంలో విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్అన్నారు శనివారం టిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. నవంబర్ 11న నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం మైదానంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరుపుతున్నట్లు తెలిపారు ఈ మేరకు రైతు గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ సభ ఎంతో కీలకమని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ భారీ సంఖ్యలో జనసమీకరణ చేయాలని, రైతు గర్జన సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష సమావేశం

ఇ పిటి కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జాప్యం చేయరాదని

ఎస్‌హెచ్‌ఓలకు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాలు జారి

ఖానాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓలా సైబర్ వారియర్స్ తా ప్రధాన కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, శనివారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా సైబర్ నేరాలకు సంబంధించిన పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్షించారు. అనంతరం డాక్టర్ జి బాలకృష్ణ ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు సంబంధించిన కేసులను త్వరగా దర్యాప్తు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు.అలాగే ఇ పిటి కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ కేసును అనవసరంగా పెండింగ్‌లో ఉంచా రాదని ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించిన డీడీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయరాదన్నారు పెండింగ్‌లో ఉన్న అన్ని కేసుల పరిష్కారానికి



అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మల్లేష్, ఎస్సైలు లింబాద్రి, అశోక్, ముత్యం, మహిళా ఎస్సై శ్రావణితో పాటు డీసీఆర్‌బీ, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండలో 'సంత' కష్టాలు!

సర్వీస్ రోడ్డుపైనే వారపు అంగడి..
స్తంభిస్తున్న ట్రాఫిక్, ప్రయాణికుల నరకయాతన

నేరడిగొండ, నవంబర్ 07 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో ప్రతి వారం నిర్వహించే వారసంత (అంగడి) స్థానిక ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంత నిర్వహణకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డు, అండర్‌పాస్ సమీపంలోనే వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అంగడి రోజున ఆ ప్రాంతమంతా జనసందోహం, వాహనాలతో కిక్కిరిసిపోతోంది.

రోడ్డుపైనే దుకాణాలు.. ఇష్టారాజ్యంగా పార్కింగ్!

మండలంలోని వివిధ గ్రామాల నుంచి వేలాదిమంది ప్రజలు నిత్యావసరాలు, కూరగాయల కొనుగోలుకు ఇక్కడికి వస్తుంటారు. వ్యాపారులు సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు పరచడంతో రహదారి ఇరుకుగా మారుతోంది. మరోవైపు, ప్రత్యేక పార్కింగ్ స్థలం లేకపోవడంతో కొనుగోలుదారులు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డుపైనే అడ్డదిడ్డంగా నిలిపివేస్తున్నారు. దీంతో కనీసం నడిచి వెళ్లేందుకు కూడా దారి లేక పాదచారులు అల్లాడిపోతున్నారు.

స్తంభిస్తున్న రవాణా.. అంబులెన్స్‌లకూ ముప్పు!

సంత రద్దీ కారణంగా ఆర్టీసీ బస్సులు, ఆటోలు, అత్యవసర వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. బస్సులు ముందడుగు వేయలేని పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు సమయానికి గమ్యస్థానాలకు చేరలేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు సైతం చిక్కుకుపోయే ప్రమాదం ఉందని స్థానికులు



భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల అలసత్వంపై మండిపాటు

మండల కేంద్రంలో జనాభా, వాహనాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వారసంతకు శాశ్వత స్థలాన్ని కేటాయించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వారం ఇదే సమస్య పునరావృతమవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

ప్రజల డిమాండ్:

ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తప్పాలన్నా.. వ్యాపారులు ప్రశాంత వాతావరణంలో వ్యాపారం చేసుకోవాలన్నా వారసంతను తక్షణమే విశాలమైన వేరే స్థలానికి తరలించాలి. అలాగే సంత రోజున వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక వసతి కల్పించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాలలను సందర్శించిన డీఈవో



బోథ్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే పదవతరగతి పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. అలాగే మంచి మార్కులు సాధిస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు త్రిబుల్ ట్రిబుల్ ఐటీబాసర లో సీటు సాధించవచ్చు అని తెలిపారు. ఎటువంటి సందేహాలున్నా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ క్రమంలోనే మండలంలోని కనుగుట్ట పాఠశాలను సైతం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమూద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి వినూత్న సిఎస్ఆర్ కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు

కోల్‌కతా శిక్షణలో సింగరేణి అధికారుల ప్రతిభ.. సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు

అభినందలు తెలిపిన సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి

మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): బొగ్గు రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, సామాజిక అభివృద్ధికి చేపట్టే ప్రాజెక్టుల రూపకల్పన, నిధుల సద్వినియోగం, పర్యవేక్షణ, మూల్యాంకనం తదితర అంశాలపై అవగాహన పెంపొందించేందుకు కోల్‌కతాలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధికారులు పాల్గొన్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, కోల్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో బొగ్గు రంగ సంస్థలకు అనువైన ప్రత్యేక సీఎస్ఆర్ విధానాలు, స్థానిక సామాజిక అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల ఎంపిక, ప్రణాళికాబద్ధమైన అమలు, నిధుల సమర్థ వినియోగం, ఫలితాల మూల్యాంకనం, దీర్ఘకాలిక సామాజిక ప్రభావం తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ గరిమా దధీచ్ పలు అంశాలను వివరించారు. సింగరేణి తరఫున హైదరాబాద్ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఐఈ), పరిపాలనాధికారి నిమ్మ భాస్కర్, సీఎస్ఆర్ విభాగం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.ఎం.డి. గౌస్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మ భాస్కర్ సింగరేణి సంస్థ అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక సామాజిక బాధ్యత కార్యక్రమాలను వివరించి జాతీయ స్థాయి ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం, జస్టిస్ ఆన్ వీల్స్, హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహార పంపిణీ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, జలవనరుల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సదుపాయాలు, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధిలో భాగంగా తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను వివరించారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో సింగరేణి చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాల పట్ల కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రశంసలు వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమ రంగాల్లో సింగరేణి అందిస్తున్న సేవలను అభినందించారు. ఇదిలా ఉండగా, సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ నిమ్మ భాస్కర్ ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. సీఎస్ఆర్ రంగంలో ఉన్నత విద్యార్హత సాధించడంతో పాటు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో సింగరేణి సామాజిక సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా వివరించి సంస్థకు గుర్తింపు తీసుకువచ్చిన నిమ్మ భాస్కర్‌ను సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు. సీఎస్ఆర్ కార్యక్రమాలు కేవలం నిధుల కేటాయింపు, ఖర్చులకే పరిమితం కాకుండా స్థానిక సమాజాల



వాస్తవ అవసరాలను తీర్చి దీర్ఘకాలిక సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను అందించేలా ఉండాలని శిక్షణలో నిపుణులు స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ బొగ్గు గనుల పరిసర ప్రాంతాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ విద్య, వైద్యం, తాగునీరు, పర్యావరణ పరిరక్షణ, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాల్లో అధికారుల భాగస్వామ్యం ద్వారా ఆధునిక సీఎస్ఆర్ విధానాలు, ఉత్తమ ఆచరణలు, సామాజిక ప్రభావ మూల్యాంకన పద్ధతులపై మరింత అవగాహన పెరిగి, భవిష్యత్తులో కార్యక్రమాలను పారదర్శకంగా, సమర్థవంతంగా, ఫలితాల ఆధారంగా అమలు చేసేందుకు దోహదపడుతుందని సంస్థ వివరించింది.

కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన



మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి):రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హెడ్‌క్వార్టర్స్, ఆర్ఐ కార్యాలయం, డాగ్ స్క్వాడ్ గదులను తనిఖీ చేసి అక్కడి నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించారు. సీపీ కార్యాలయ భవన ప్రాంగణంలో విధులు నిర్వహించే ఆర్మ్డ్ గార్డులు, గేట్ డ్యూటీలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హెడ్‌క్వార్టర్స్ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ భద్రతను పటిష్టంగా పర్యవేక్షించాలని సూచించారు. కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భద్రతా విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, కార్యాలయ నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం...



బెజ్జూర్(ప్రజాజ్యోతి): ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని బెజ్జూర్ పోలీసులు సూచించారు. మండలంలోని ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, ఓటీపీ మోసాలు, కేవైసీ పేరుతో జరిగే మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాల గురించి ప్రజలకు వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల నివారణకు సహకరించాలని కోరారు.

ప్రథమ్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ పోస్టర్ల ఆవిష్కరణ



బోథ్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) మండలంలోని దన్నూరు బి గ్రామంలో ప్రథమ్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ పోస్టర్లను సంస్థ కోఆర్డినేటర్ రమేష్ గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దన్నూరు బి గ్రామనిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అని పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కంప్యూటర్ ట్రైనింగ్, హోటల్ మేనేజ్మెంట్ తదితర రంగాలలో నైపుణ్య శిక్షణ వల్ల ఉపాధి పొందే అవకాశం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నల్ల శ్రీకాంత్ రెడ్డి, బద్దం శ్యాంసుందర్ రెడ్డి, రాంబత్తుల లక్ష్మణ్, దశరథ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

ధరల సెగతో.. పండుగ కళ వెలవెల!

ఆర్థిక ఇబ్బందులతో దీపావళి సంబరాలకు దూరమవుతున్న సామాన్యులు

నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాలి: గోగార్ల తిరుపతి



ఆసిఫాబాద్ నవంబర్ 7 ప్రజా జ్యోతి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుల పండుగ సంతోషాన్ని దూరం చేస్తున్నాయని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి అన్నారు. శనివారం వాంకిడి మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు దీపావళి వచ్చిందంటే ప్రతి ఇంట్లో పండుగ సందడి కనిపించేదని, పిల్లలకు కొత్త బట్టలు కొనడం, టపాసులు కాల్చడం, మిఠాయిలు పంచుకోవడం వంటి వేడుకలతో కుటుంబాలు ఆనందంగా గడిపేవని గుర్తుచేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులతో పండుగ కళ క్రమంగా తగ్గుతోందన్నారు. బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయల ధరలతో పాటు విద్య, వైద్యం, ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లుల భారం పెరగడంతో సామాన్య కుటుంబాలు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నాయని పేర్కొన్నారు. వచ్చిన ఆదాయం రోజువారీ అవసరాలకే సరిపోతోందని, పండుగకు ప్రత్యేకంగా ఖర్చు చేయాలంటేనే కుటుంబాలు వెనుకడుగు వేస్తున్నాయని తెలిపారు. పండుగలంటే కేవలం దీపాలు, టపాసులు మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో సంతోషం, ఆర్థిక భరోసా ఉండాలని అన్నారు. ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు కార్మికులు, ఉద్యోగులు, రైతులు, కూలీల ఆదాయాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని గోగార్ల తిరుపతి డిమాండ్ చేశారు.

ఎల్‌నినో నేపథ్యంలో రోజుకు కనీసం 20 వేల టన్నుల బొగ్గు తెలంగాణకు సరఫరా చేయాలి



సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాలు

మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి నిర్దేశించుకున్న వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గు అధికోత్పత్తి సాధించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను వేగవంతం చేసి బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని సూచించారు. శనివారం సాయంత్రం సింగరేణి భవన్‌లో నైనీ గనిపై సంస్థ డైరెక్టర్లు, సంబంధిత జనరల్ మేనేజర్లతో ఆయన ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగే అవకాశమున్నందున నైనీ గని నుంచి రోజుకు కనీసం 20 వేల టన్నులకు పైగా బొగ్గును రాష్ట్రానికి రవాణా చేయాల్సిన అవసరం ఉందని సీఎండీ పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఓవర్ బర్డెన్ తొలగింపును పెంచడం ద్వారా బొగ్గు వెలికితీతకు మరింత అవకాశం ఏర్పడుతుందని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నైనీ గని జనరల్ మేనేజర్ బైద్య గనిలో ప్రస్తుతం జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు పనుల పురోగతిని సీఎండీకి వివరించారు. బొగ్గు రవాణా సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎండీ సూచించారు. ఈ సమీక్షలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) దేవేందర్‌తో పాటు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

గుడిపేట పెట్రోల్ బంకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ప్రమాద స్థల పరిశీలన..

సమగ్ర దర్యాప్తునకు ఆదేశం



మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జోన్ పరిధిలోని హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిపేట పెట్రోల్ బంకు సమీపంలో జాతీయ రహదారి 63పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును, కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్‌లను ఇప్పటివరకు సేకరించిన వివరాలపై ఆరా తీశారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల వైపు నుంచి ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు లక్షెట్టిపేట వైపు వెళ్తుండగా, గుడిపేట పెట్రోల్ బంకు సమీపంలో అదే దిశలో వెళు ్తన్న టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం టిప్పర్‌ను ఢీకొని రోడ్డుపై పడిపోయింది. ఈ సమయంలో టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాన్ని నడపడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వారిపై నుంచి టిప్పర్ వెళ్లింది. ఈ దుర్ఘటనలో సోహైల్ అఫ్రోజ్‌తో పాటు మరో వ్యక్తి సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, వేల్పుల సిద్ధార్థ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఈ ప్రమాదంలో మొత్తం ముగ్గురు మృతి చెందడంతో విషాదం నెలకొంది. ఘటనపై హాజీపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌లో మార్పులు చేయాలి

మాల, మహర్, నేతకాని కులాలకు తీవ్ర అన్యాయం

40 నోటిఫికేషన్లలో ఒక్క ఉద్యోగమూ దక్కలేదు: అశోక్ మహుల్కర్



ఆసిఫాబాద్ , నవంబర్ 7 ప్రజా జ్యోతి ఎస్సీ వర్గీకరణలో అమలు చేస్తున్న రోస్టర్ విధానాన్ని వెంటనే మార్చాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ డిమాండ్ చేశారు. ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాల, మహర్, నేతకాని కులాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విడుదల చేసిన సుమారు 40 ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్ల పరంగా తమ కులాలకు చెందిన అభ్యర్థులకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన తమ వర్గాలకు అన్యాయం జరగడం బాధాకరమన్నారు.ప్రభుత్వంలో, కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తమ వర్గాల నాయకులు ఈ సమస్యపై స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుత రోస్టర్ విధానం కొనసాగితే భవిష్యత్ తరాల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాతి నాయకులు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు స్పందించి రోస్టర్ విధానంలో మార్పు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, వర్షవాస్ కమిటీ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, జిల్లా ఆర్గనైజర్ రోషన్, శ్యామ్‌రావు, రాజేశ్వర్, బౌద్ధ ఉపాసకులు పాండు, విఠల్, శ్రీనివాస్, రమేష్, అరుణ్, దీపక్, ఇంద్రజిత్, నాగ్‌సేన్ తదితరులు పాల్గొన్నారు.

చింతగూడలో ఉచిత వైద్య శిబిరం

గ్రామస్తులకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



కేరమేరి నవంబర్ ప్రజా జ్యోతి కేరమేరి మండలం లోని గొండగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని చింతగూడ గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రియాన్, మెడికల్ ఆఫీసర్‌తో పాటు సర్పంచ్ ఆత్రం అన్నిక, ఆశా కార్యకర్త సిదం భీంబాయి, కుంరం అంతుబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురికి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్తపోటు (బీపీ) పరీక్షలు చేశారు. పరీక్షల్లో గుర్తించిన ఆరోగ్య సమస్యలను బట్టి అవసరమైన వారికి మందులు, టానిక్ లు ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం రోజున ఆకస్మికంగా సందర్శించి రివ్యూ మీటింగ్ ని నిర్వహించారు. న్యూ కంజర్ భూముల రీ సర్వే, తోపాటు ఆఫీసు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ మాధవరావు, ఆర్డీవో దేవిదాస్, తాసిల్దార్ సరిత, డి. టి.బాబు సింగ్ ఆర్ ఐ నరేందర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతికిదర్పణం

దండారి ఉత్సవాలు

-బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్





బోథ్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు దర్పణం దండారి ఉత్సవాలని జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని పట్నాపూర్, మేడిగూడ, గ్రామంలో నిర్వహిస్తున్న ఆదివాసీ సంప్రదాయ దండారి ఉత్సవాలను బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు మన సమాజానికి అమూల్యమైన వారసత్వమని, వాటిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఆదివాసీ ప్రజలు తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఐక్యతతో ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు గిరిజనుల కళా వైభవాన్ని, సామాజిక ఐక్యతను చాటిచెబుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ జి పి పంద్రం శంకర్ న్యాయవాదులు ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్, సర్పంచ్ పంద్రం సుగుణ శంకర్ కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావ్ పటేల్ తోడషం నీలాకాంత్ రావ్ పూజారి పోతన్న మాడవి లాల్ దేవ్ గోపాల్ తోడషం విజయ్ కుమార్ , ఆదివాసీ పెద్దలు, యువత, గ్రామస్తులు ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు. .

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

అవసరమైతే సస్పెండ్ చే స్తాం

49 వార్డుల్లో పారిశుద్ధ్య ప నులపై ప్రత్యేక దృష్టి సారిం చాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ బం దారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) మున్సిపల్ సిబ్బంది పట్ట ణంలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష స తీష్ హెచ్చరించారు.అదిలా బాద్ పట్టణంలోని 49 వా ర్డులకు సంబంధించిన సాని టేషన్ జవాన్లు, సానిటేషన్ డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికు లు, సానిటేషన్ ఎస్ఐ , ఇన్ చార్జీలతో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష స తీష్ ప్రత్యేక సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భం గా చైర్‌పర్సన్ మాట్లాడు తూ అదిలాబాద్ పట్టణం లోని 49 వార్డుల్లో పారిశు ద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ పూర్తి బాధ్యత సానిటేషన్ వర్కర్లు, డ్రైవర్లు, జవాన్లపై ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో చెత్తను ఎప్ప టికప్పుడు సేకరించి, ఎక్క డా చెత్త పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. ఈ పనులపై నిరంతర పర్య వేక్షణ బాధ్యతను సానిటేష న్ ఎస్ఐ, ఇన్‌చార్జి నారా యణరెడ్డి పర్యవేక్షించాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం 49 వార్డులకు సంబంధించి 46 చిన్న చెత్త సేకరణ వాహ నాలు, 21 ట్రాక్టర్లు, 3 జేసీబీ లు, ఒక ల్యాడర్ తదితర వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇన్ని వాహనాలు ఉన్నప్ప టికీ అప్పుడప్పుడు కొన్ని వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, అలాంటి సమయంలో పక్క వార్డు ల వాహనాలను వినియో గించుకోవాలని సూచించారు. అవసరమైతే అందుబా టులో ఉన్న ఇతర వాహనాల ద్వారా సంబంధిత కాలనీ లోని చెత్తను పూర్తిగా తొల గించాలని డ్రైవర్లు, జవాన్ల కు స్పష్టం చేశారు. శుక్రవా రం మున్సిపల్ కార్యాల యం ఎదుట చెత్త పేరుకు పోయిన ఘటనను తీవ్రంగా పరిగణించినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, సానిటేష న్ ఎస్ఐకి షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు సం బంధిత జవాన్‌ను సస్పెండ్ చేయడం, ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు చిన్న వాహన డ్రైవ ర్లను విధుల నుంచి తొలగిం చడం జరిగిందని పేర్కొన్నా రు.ఇకపై ప్రతి వార్డులో సా నిటేషన్ ఎస్ఐ , ఇన్‌చార్జీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పా రిశుద్ధ్య పనులను నిరంత రం పరిశీలించాలని ఆదేశిం చారు. తాను కూడా వివిధ కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. వి ధుల్లో నిర్లక్ష్యం వహించే సి బ్బందిపై సస్పెన్షన్‌తో పాటు, విధుల నుంచి తొలగించే చ ర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. అదేవిధంగా కొంతమంది డ్రైవర్లు ఒకటి లేదా రెండు ట్రిప్పులు మాత్ర మే చెత్త సేకరించి 11 , 12 గంటలకే వాహనాన్ని పా ర్కింగ్ చేసి వెళు ్నారని, కాలనీలో చెత్త ఉన్నా కూడా తొందరగా డంపింగ్ యార్డు కు వెళ్లి వాహనాలను పా ర్కింగ్ చేసి విధులు ముగి స్తున్నారనే విషయాన్ని ప్రస్తా విస్తూ, ఇకపై అలాంటి విధా నాలకు స్వస్తి పలకాలని సూచించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తప్ప ని సరిగా విధుల్లో ఉండాలని, ప్రతి కాలనీలో అవసరాన్ని బట్టి రెండు, మూడు లేదా నాలుగు ట్రిప్పులు వేసి చె త్తను పూర్తిస్థాయిలో సేక రిం చాలని ఆదేశించారు.ఒక కా లనీలో చెత్త సేకరణ పూర్తయ్యే వరకు సంబంధిత డ్రై వర్, సానిటేషన్ జవాన్ పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వాహనాల్లో ఏవైనా మరమ్మతులు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికా రులు వెంటనే స్పందించి వాటిని సరిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మరికొన్ని కొత్త వాహనాలు కూడా అందుబాటులోకి రాను న్నాయని తెలిపారు. అదిలాబాద్ మున్సిపాలిటీలో ఇత ర మున్సిపాలిటీలతో పోలి స్తే ఎక్కువ సంఖ్యలో వాహ నాలు అందుబాటులో ఉన్న ప్పటికీ, పారిశు ద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉం డకూడదని చైర్‌పర్సన్ స్ప ష్టం చేశారు. ప్రజలకు పరిశు భ్రమైన వాతావరణం కల్పిం చడమే లక్ష్యంగా ప్రతి ఒక్క రూ బాధ్యతాయుతంగా వి ధులు నిర్వర్తించాలని సూ చించారు. ఇలాంటి ఘటన లు పునరావతాలు అయితే సహించేది లేదని అవసర మైతే సస్పెండ్ చేస్తాం అని, విధుల నుండి కూడా తొలగి స్తామని హెచ్చరించారు. ప్ర జలు కూడా మున్సిపల్ శా నిటేషన్ సిబ్బందికి సహక రించాలని, ఎక్కడపడితే అ క్కడ ఉదయం లేచి చెత్త వే యకూడదని , చెత్త వాహ నం వచ్చేవరకు కొద్దిగా వె యిట్ చేయాలని అదేవి ధంగా సభ్యులు కానీ , అంద రూ చెత్త వాహనాలను, డ్రై వర్లను కొద్దిగా పర్యవేక్షిస్తూ ఉండాలని చైర్పర్సన్ తెలి పారు.ఈ కార్యక్రమంలో సా నిటేషన్ ఎస్ఐ శంకర్ , నా రాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, బిఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎన గంటి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజ య్, జిషాన్, అర్బాజ్, పర్వే జ్, మహిబూబ్, నాగసేన్, కిషోర్ సలీం , బబ్లు బి ఆర్ ఎస్ , ఎంఐఎం , కాంగ్రెస్ పా ర్టీ కౌన్సిలర్లు, సానిటేషన్ ఇ న్‌చార్జీలు , డిఈఈ సందీప్, వివిధ వార్డుల సానిటేషన్ జవాన్లు, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హర్కాపూర్ లో దండారి గుస్సాడీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ జీ నగేష్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ శనివా రం గుడిహత్నూర్ మండ లంలోని హర్కాపూర్ గ్రామంలో దండారి గుస్సాడీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఎంపీని సంప్రదాయబ ద్ధంగా డప్పు భజంత్రుల తోనృత్యాలు చేస్తూ ఆహ్వానం పలికారు. గుస్సాడి దండారి నృత్యాలు, మహిళ గోండి నృత్యంతో పాటు కోలాటం ఆడుతూ గిరిజన సంస్కృతినీచాటారు. ఈ సందర్భంగా ఎంపీ పూజలు నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో బిజె పి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, మాజీ రైల్వే బో ర్డు మెంబర్ జీ.వీ.రమణ, రైల్వే బోర్డు మెంబర్ గణేష్, సర్పంచ్ నిశాంత్, జాదవ్ రమేష్, జుగాదిరావు గ్రామ పటేల్ సర్మేడి, కటోడ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి జరుపుకోవాలి

కాంగ్రెస్ శ్రేణులకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపు



ఆసిఫాబాద్, నవం బర్ 7 ప్రజా జ్యోతి దీపావళి పండుగ సందర్భంగా నవం బర్ 8న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొనాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి దీపావళి శు భాకాంక్షలు తెలియజేస్తూ పండుగ ఆసందాన్ని పంచుకోవాలన్నారు ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి జీవితకాల కల అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆత్రం సుగుణక్క కోరారు.

భారీగా దేశీదారు పట్టివేత



అదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేష న్ అదిలాబాద్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ అదిలాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన దాడులలో, మహారా ష్ట్రకు చెందిన దేశీదారు పట్టుకున్నారు. కొందరు మహారాష్ట్ర నుండి దేశీదారు మద్యం రవాణా చేస్తున్నారన్న ఖచ్చితమైన సమాచారం మేరకు పెండల్ వాడ గ్రామ శివారు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా మ హారాష్ట్రలోని పిప్పల్ కోటి దేశీదారు మద్యం షాపునుండి పెండల్ వాడ గ్రామానికి నడక మార్గాన నెత్తి మీద దేశీదారు పెట్టెలు పెట్టుకొని పెండల్ వాడ గ్రామానికి చెందిన బావునే శ్రీనివాస్, లాండ్గే మారుతి, లాండ్గే సునీల్, తప్రే రాజు, బావునే సుభాష్‌లు అధికారులను చూసి వారి నెత్తిమీద ఉన్న దేశీదారు మద్యం పెట్టెలు వదిలి పారి పోయారు. అనంతరం అధి కారులు వాటిని స్వాధీనం చేసుకొని లెక్కించగా సుమారు 90 మీ.లీపరి మాణం గల (36) లీటర్ల గల(400) దేశీదారు మద్యంబాటిళ్లను, 180 మీ. పరిమాణం గల (30.24) లీటర్లగల (168) దేశీదారుమద్యం బాటిళ్లను మొత్తం (66.24) లీటర్ల దేశీ దారు మద్యమును పట్టుకు న్నట్లు అదిలాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు, సదరు వ్యక్తుల పై కేసులు నమోదు చేసి నట్లు తెలిపారు. ఈ దాడులలో అదిలాబాద్ ఎక్సైజ్ స్టే షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ అదిలాబాద్ సబ్ ఇ న్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది మధు, వెంకటేష్, హరీష్ బీరయ్య పాల్గొన్నా రు. ఎవరైనా దేశీదారు మద్యం రవాణా, విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

దండారి ఉత్సవాలు.... ఆదివాసీ సంస్కృతికి ప్రతీ కలు

ఎమ్మెల్యే పాయల్ శంకర్

జంబుల్ దరి గ్రామం దండారి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి) దండారి ఉత్సవాలు ఆదివాసి సంస్కృతికి ప్రతీకలు అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం జంబు ల్దరి గ్రామంలో శనివారం నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగకు ముందు ఆదివాసీలు అనాదిగా ఆచరిస్తున్న దండారి ఉత్సవాలు, గుస్సాడీ నృత్యాలు మన పూర్వీకులు అందించిన గొప్ప సాంస్కృతిక వారసత్వమని అన్నారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లి ప్రే మానురాగాలు, ఆప్యాయ తలు పంచుకుంటూ ఐకమ త్యంతో పండుగ జరుపు కో వడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆదివాసీ నృత్యాలు, సంప్రదాయాలు, పండుగలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, వీటిపై పరిశోధనలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మనిషి తన బాధలను మరచి, అందరినీ తనవారిగా భావిస్తూ సంతోషంగా జీవించాలనే గొప్ప సందేశం దండారి ఉత్సవాల్లో దాగి ఉందని పేర్కొన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభు త్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పలు పథకాలను అమలు చేస్తోందన్నారు యువత చెడుఅలవా ట్లకు దూరంగాఉంటూ, మన పూర్వీకులు అందించిన సంప్రదాయాలను ఉత్సాహంగా కొనసాగించాలని, ఐకమత్యంతో సుఖ సంతో షాలతో జీవించాలని సూ చించారు .

గుస్సాడి, దండారీ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు,







ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి, నవంబర్ 7, (ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవె ల్లి మండలంలోని దొంగర్ గావ్ గ్రామంలో నిర్వహించిన గుస్సాడి, దండారీ వేడుకల్లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న నాయకులకు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో గుస్సాడి లు ఘన స్వాగతం పలికి అతిథులకు శాలువాతో సన్మా నించారు. గుస్సాడి, దండారీ నృత్యాలను తిలకిస్తూ కళాకారులను, గ్రామస్తులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా సోయం బాపూరా వు మాట్లాడుతూ గుస్సాడి, దండారీ నృత్యాలు ఆదివా సీల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. తరతరాలు గా వస్తున్న ఆదివాసీ ఆచారాలు, సంప్రదాయాలు, కళలను భావితరాలకు అందించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీ యు వత చదువులపై దృష్టి సా రించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. గ్రామా నికి రోడ్డు సౌకర్యం సక్రమం గా లేదని, ఈ విషయం ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని, నెట్ వర్క్ సమస్యను తీర్చడాని కి తనవంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చా రు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తె లిపారు. గుస్సాడి, దండారీ వేడుకలు నిర్వహించుకు నేందుకు అవసరమైన పెద్ద నిర్మాణంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఆది వాసీ కళలు, సంస్కృతికి ప్ర భుత్వం అండగా నిలుస్తోం దని అన్నారు. ఆదివాసీ క ళాకారులను ప్రోత్సహిస్తూ వారి సంప్రదాయాలకు తగి న గుర్తింపు కల్పించేందు కు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందూర్ బాదు పటేల్, మహాజన్ అర్కా సెడమా రావు, దేవరీ పెందూర్ భీంరావు, సర్పంచ్ విమల బాయి, ఉప సర్పంచ్ సీత భాయి, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్సంగ్ తానాజీ, కనక తులసిరామ్, మోహన్ రావు, రాజ్ గోండ్ సేవ సమితి ఇంద్రవెల్లి అధ్యక్షులు గణేష్, విశాల్, గ్రామ పెద్దలు, ఆదివాసీ మహిళలు, యువత, గుస్సాడి, దండారీ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గం శేఖర్‌కు ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్ మెంట్ ఇన్‌చార్జిగా దుర్గం శేఖర్

నియామక ఉత్తర్వులు జారీ



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ డిపా ర్ట్మెంట్ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్ ను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం నేతలు ఉత్త ర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో ఆదిలాబాద్ పార్ల మెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్ చార్జిగా నియమితులైన దుర్గం శేఖర్‌కు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం నియామక ఉత్తర్వుల (ఆర్డర్ కాపీ)ను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా దుర్గం శేఖర్‌ను నాయకులు అభినందించి, నూతన బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వహిస్తూ ఆది లాబాద్ పార్లమెంట్ పరిధి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాం క్షించారు.తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టా నానికి దుర్గం శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

అంగన్వాడీ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టుల భర్తీ పారదర్శకంగా చేపడతాం: కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 7 ప్రజా జ్యోతి అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టులతో పాటు వైద్య ఆరోగ్య శాఖలోని పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆశ చూపే దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని శనివారం ఒక ప్రకటనలో సూచించారు.పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల విద్యార్హతలు, ధ్రువపత్రాలు, ఇతర అర్హతలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక ప్రక్రియ చేపడతారని పేర్కొన్నారు. నియామకాల్లో ఎలాంటి అవకతవకలు, సిఫార్సులు, అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఎంపిక జాబితాలో పేరు వచ్చేలా చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ప్రలోభాలకు గురిచేసినా నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దన్నా రు. పోస్టుల భర్తీపై సందేహాలుంటే సంబంధిత మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను నేరుగా సంప్ర దించి వివరాలు తెలుసుకోవాలని కోరారు. సోషల్ మీడియా, ఇతర అనధికారిక మార్గాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కలెక్టర్ సూచించారు.

రిమ్స్ ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలేటర్ల చోరీ కేసు ఛేదించిన పోలీసులు

టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ -- నాలుగు వెంటిలేటర్లు స్వాధీనం

ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్

రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలు రికవరీ

చోరీ చేసిన వైద్య పరికరాలను కొనుగోలు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్

మహారాష్ట్ర, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ గతంలో చోరీలకు పాల్పడిన నిందితులు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి లో ఇటీవల వెంటి లెటర్లను చోరీ చేసినా దొంగలను ఎట్ట కేలకు పోలీసులు పట్టుకు న్నారు.ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో రోగులకు అత్యవసర చికిత్స అందించే వెంటిలేటర్లను చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాను పోలీ సులు అరెస్ట్ చేసి, చోరీకి గు రైన వెంటిలే టర్లతో పాటు ఇతర వైద్య పరికరాలను తిరిగి స్వాధీనం చేసుకున్న ట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. గత నెల 30వ తేదీన మహా రాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బా సన్ మోతే, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు టెక్నీషి యన్లుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి ప్రవే శించారు. రోగులకు చికిత్స అందిస్తు న్న సమయంలో వారి ప్రాణ హాని కలిగించే విధానంగా ఆసుపత్రిలోని రెండో అంత స్తులో ఉన్న ఆర్ ఐ సి యు, ఎస్ ఎఐ ఆర్ ఐ వార్డులలో రోగులకు అత్యవసర చికి త్స అందించే నాలుగు పని చేసే మైండ్ రేబ్రాండ్ కు చెం దిన వెంటిలేటర్లను చోరీచేసి మహారాష్ట్రకు తరలించారు. అనంతరం చోరీ చేసినవైద్య పరికరాలను విక్రయించేం దుకు హైదరాబాద్ కు చెంది న మెడికల్ ఎక్విప్మెంట్ సే ల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండా రెడ్డిని సంప్రదించారు. దొంగిలించిన వస్తువులని తెలిసి కూడా కొనుగోలు చేసేందుకు అంగీకరించిన కొండల్ రెడ్డి, వాటిని కొనుగోలు చేయడానికి చంద్రాపూర్ కు వచ్చాడు. వైద్యపరిక రాలను కారులో పెట్టుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆదిలాబాద్ ఆర్టీవో కార్యాల యం సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వ హిస్తున్నారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోవడానికి ప్రయత్నించ గా, పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకు న్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీ ఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి, టూటౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై అఖిల్, ఆర్ ఎస్ఐ గోపికృ ష్ణ, సిబ్బంది హెచ్ సి రమణ, క్రాంతి, త్రిశూల్, అఖిల్, నరేష్ తదితరుషలు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రభుత్వం అండ

మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

236 మంది లబ్ధిదారులకు రూ.2.36 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ

మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రధాన లక్ష్యమని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షు రాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు శనివారం ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ ప్రాంతాలకు చెందిన 236 మంది లబ్ధిదారులకు రూ.2,36,27,376 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులను కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి సంబంధిత మండలాల ఎంఆర్ఓలతో



కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు భారంగా మారకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ పథకా లు పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు మంచిర్యాల నియోజకవర్గంలో మొత్తం 3,388 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయ లింగు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, కో-ఆప్షన్ స భ్యులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగను పురస్కరించుకొని మన్నెగూడ గ్రామ గిరిజన ప్రజలకు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి. అదిత



నవంబర్ 7,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం మన్నెగూడ గ్రామ గిరిజన ప్రజలకు స్వీట్లు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా మహిళా కార్యదర్శి బి.అదిత వారితో దీపావళి పండుగ జరుపు కున్నారు.అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి. అదిత మాట్లాడుతూ... దీపావళి పండుగను పురస్కరించుకొని అట్టి సందర్భంలో గిరిజన గ్రామా ల్లో నిరుపేద ఆదివాసి వృద్ధులు, మహిళలు, పిల్లలతో కలిసి దీపావళి పండుగ జరుపుకున్నారు. ఆదివాసి నిరుపేద మహిళల తో ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను విన్నారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు గిరిజన గ్రామాల ప్రజలను నిర్భయంగా ఉండాలని సంతోషంగా జీవించాలని ధైర్యాన్ని ఇచ్చి ఓదార్చారు. మీకు అండగా,తోడుగా, ధైర్యంగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగునీటి, విద్యుత్, విద్య, వైద్య, సమస్యలు ఉంటే నిర్భయంగా చెప్పాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు అందజేస్తున్న ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందనట్లయితే ప్రభుత్వం ద్వారా అందించే విధంగా తోడ్పడుతానని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనులు జరగకుంటే అధికారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకొని పని చేయనట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి. అదిత అన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయాలలో దళిత, బడుగు బలహీన వర్గాల పాత్ర కీలకం

డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్
ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎస్సీ విభాగం
ఇన్‌చార్జిదుర్గం శేఖర్ కు ఘన సన్మానం



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ విజయాలలో దళిత, బడుగు, బలహీన వర్గాల పాత్ర కీలకంగా మారిందని డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నా యకులు, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం శేఖర్‌ని నూతనంగా ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగాని యమిస్తూ కాంగ్రెస్ పార్టీ అ ధిష్ఠానం బాధ్యతలు అప్ప గించింది. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టి న దుర్గం శేఖర్ ని ఆదిలాబా ద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అ ధ్యక్షులు డాక్టర్ నరేష్ జాద వ్ ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షు లు డాక్టర్ నరేష్ జాదవ్ మా ట్లాడు తూకాంగ్రెస్ పార్టీ విజ యాలలో దళిత, బడుగు, బలహీన వర్గాల పాత్ర ఎంతో కీలకమని, సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్య మని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దళితుల కు సముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ రాజకీయంగా, సామాజికంగా వారి అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు.దుర్గం శేఖర్ కి పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించడం అభినందనీయ మని, ఆయనకు ఉన్న రాజ కీయ అనుభవం, పార్టీ పట్ల నిబద్ధత, ప్రజలతో ఉన్న అ నుబంధం పార్టీ బలోపేతా నికి ఎంతగానో దోహదపడ తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్, జెడ్పీటీసీ, ఎం పీటీసీ తదితర స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ విభాగాన్ని క్షేత్ర స్థాయిలో మరింత బలోపే తం చేయాలని, కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తల ను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితు లైన దుర్గం శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎ స్సీ విభాగం ఇన్‌చార్జిగా బా ధ్యతలు అప్పగించిన కాంగ్రె స్ పార్టీ అధిష్ఠానానికి, టీ పీ సీసీ నాయకత్వానికి, ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు డాక్టర్ నరేష్ జాదవ్ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వహి స్తూ ఎస్సీ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరు వ చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ గ్రా మస్థాయి నుంచి పార్లమెం టరీ స్థాయి వరకు ఎస్సీ వి భాగాన్ని బలోపేతం చేసేం దుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చే స్తానని స్పష్టం చేశారు. దు ర్గం శేఖర్‌కు నూతన బాధ్య తలు దక్కడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ దేరా కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, జాదవ్ రాదే శాం, ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి దేవిదాస్, జిల్లా మీ డియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, సోనియా మంథ ని, అదవాలి రేఖ, గంగన్న, పొట్ట అశోక్, పట్టణ కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు చంద్రాల రాహుల్,ఎస్ జిల్లా ఎస్సీ విభాగం నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్య క ర్తలు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు




ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలి: కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్, నవంబర్ 7 ప్రజా జ్యోతి దీపావళి పండుగను పురస్కరించు కుని జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ కె. హరిత శుభా కాంక్షలు తెలిపారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజ లందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాల ని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సా హాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నా రు.అదే సమయంలో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. బాణసంచా కాల్చే సమయంలో చిన్నపిల్లలు, మహి ళలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు.

రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి

ఆత్మహత్యల నివారణకు విస్తృత అవగాహన కల్పిం చాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టపోయిన రైతుల్లో భరో సా కల్పించాలని, పంట రు ణాల రీషెడ్యూలింగ్‌పై ప్రతి రైతుకు అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశిం చారు. రైతుల ఆత్మహత్యల నివారణకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించా రు.శనివారం సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీ ఓ, జెడ్పీ సీఈఓ, డీపీఓ, ఎంపీడీఓలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో రైతుల సంక్షేమం, పంట రుణాలపు నర్వ్యవస్థీకరణ, ఆత్మహా త్యల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో 33 శాతానికి పైగా పంట నష్టం జరిగిన రైతుల వివ రాలను వ్యవసాయ శాఖ వేగంగా సేకరించి సమగ్ర నివేదిక రూపొందించాలని ఆ దేశించారు. రైతులు తీసుకున్న పంట రుణాలను బ్యాం కుల ద్వారా రీషెడ్యూల్ చే సేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ వెసులుబాటుపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహా యక చర్యలు, బ్యాంకులు కల్పిస్తున్న రుణ సదుపా యాలపై రైతులకు సరైన సమాచారం చేరవేయాలన్నా రు. గ్రామాల్లో దండోరా వేయించాలి, విస్తృత ప్రచారం చేపట్టాలని డీపీఓ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రైతుల్లో ఉన్న అ పోహలు, ఆందోళనలను తొలగించి ధైర్యం కల్పించాల ని, వారి సమస్యలను ఎప్ప టికప్పుడు తెలుసుకుంటూ ఆత్మహత్యల నివారణకు క్షేత్రస్థాయిలో సమన్వయం తో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం పింఛన్ దరఖాస్తులు, దివ్యాంగుల యూడీఐడీ ధ్రువీకరణ పత్రాలు, బీడీ కార్మి కుల పింఛన్లపై సమీక్షించారు. అనర్హులు, సందేహాస్ప దంగా ఉన్న కేసులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరపాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారికి మరో అవకాశం

ఎన్యుమరేషన్ ఫారం సమర్పించి ఓటు హక్కును పున రుద్ధరించుకోవాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) ఓటరు జాబితా ప్రత్యేక సవ రణ ప్రక్రియలో భాగంగాము సాయిదా ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైన వారికి తమ ఓటు హ క్కును తిరిగి పొందేందుకు మరో అవకాశం కల్పిస్తున్న ట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్ని కల అధికారులు, కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవ రణ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఏఎస్‌డీ జాబితాలో పేర్లు ఉన్నవారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేరును పునరుద్ధరించుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎస్. రాజే శ్వర్ మాట్లాడుతూ, ఏ ఎస్ డీ జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం, గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై ప్రదర్శిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు, ఓట ర్లందరికీ విస్తృ తంగా అవగా హన కల్పించాలని సూచిం చారు. ఏఎస్‌డీ జాబితా





లో పేర్లు ఉండి, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు నిబంధనల ప్రకారం ఫారం-సి ద్వారా మరోసారి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియపై నియోజకవర్గ, జి ల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావే శాలు నిర్వహించి పూర్తి వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు చేపట్టి,ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయా లని అధికారులకు సూచించారు.ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకో వాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు రెవెన్యూ కలె క్టర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ ఓ ప్రవంతి, ఎన్నికల పర్యవే క్షణ అధికారి నలందప్రియ, నాయబ్ తహసీల్దార్ మధు సూదన్, వివిధ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్ (టి) అంబేద్కర్ భవన్ లో బౌద్ధ సమాజ్ సిర్పూర్ (టి) మండల కమిటీ

ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వర్షావాస్ సమప్తి వేడుకలను ఘనంగా నిర్వహించి

అందులో భాగంగా భక్తిశ్రద్ధలతో బౌద్ధ సాంప్రదాయం ప్రకారం బుద్ధపూజ పాట్ చేసి బౌద్ధధర్మ ప్రాముఖ్యత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను వివరించి, విశ్లేషించి, క్లుప్తకరించారు

అన్నదాన కార్యక్రమంలో

బౌద్ధశ్రమినేర్ లు, ఉపాసకులు,బౌద్ధ బంధువులు,సిర్పూర్ (టి)నియోజకవర్గ బౌద్ధ సంఘం,అంబేద్కర్ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు:

నవంబర్7,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో బౌద్ధ సమాజ్ సిర్పూర్(టి) మండల కమిటీ ఆధ్వర్యంలో వర్షావాస్ సమాప్తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా భక్తిశ్రద్ధలతో బౌద్ధ సాంప్రదాయం ప్రకారం బుద్ధ పూజా పాట్ చేసిన అనంతరం బౌద్ధ శ్రామినేర్ లు, ఉపాసకులు, బౌద్ధ బంధువులు,బౌద్ధ సమాజ్ సభ్యులు, దమ్మ ఉపాసకులు, అంబేద్కర్ అభిమానులు బౌద్ధ ధర్మ ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను వివరించి విశ్లేషించి కులుప్తకరించి, అవగాహన కల్పించారు. అనంతరం వీరికి, బౌద్ధ ధర్మ భక్తులకు అన్నదాన నిర్వహించారు.మూడు నెలల పాటు కొనసాగిన వర్షావాస్ కార్యక్రమం ముగింపు సందర్భంగా బౌద్ధ ధమ్మం, బుద్ధుని బోధనలు, సమానత్వం, సోదరభావం, ఐకమత్యం వంటి విలువలను స్మరించుకున్నారు. బౌద్ధ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు ఫుల్ ఝలే నాందేవ్, బసర్కార్ విశ్వనాథ్, డాక్టర్ సునీత-రావుజీ, నగరడే రాజు, దుర్గం తులసిరాం, దుర్గం శివరాం, దుర్గం విక్రమ్, మానేపల్లి ప్రభాకర్, నర్నోరే కుశాల్, తాక్ సండే దేవిదాస్, కంమ్రే సురేష్, జాడి గణేష్, దుర్గం జయంత్, దుర్గం తిరుపతి, కొండగుర్లే. హిరమన్, పుల్జాలే బండురావు బౌద్ధ సమాజ్ కౌటాల మండల అధ్యక్షులు ,పిప్రే ప్రభాకర్, విశ్వాస్





జక్తాప్, కత్తెర్లే ఆత్మరావ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, డా బి ఆర్ అంబేద్కర్ సేవ సమితి ఇంటర్ నేషనల్, గోవిందరావు, కొండగుర్లే మారుతి, దుర్గం వెంకటేష్, తదితరులు కొండగుర్లే దేవాజి,చాహరే పాల్గొన్నారు.

దీపావళి ఆఫర్ పేరుతో సైబర్ మోసాల వల..

ప్రజలూ తస్మాత్ జాగ్రత్త

ఎయిర్‌టెల్ పేరుతో రూ.2 వేల నకిలీ కానుక..

లింక్ తెరిస్తే బ్యాంకు ఖాతాలకు ముప్పు..

అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ సూచన

కారేపల్లి : పండుగల వేళ ప్రజలకు ఉచిత కానుకల ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నునావత్ సాగర్ తెలిపారు. దీపావళి కానుకగా ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ రూ.2,000 నగదు అందిస్తోందంటూ వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న సందేశాలు నకిలీవని పేర్కొన్నారు. ఇలాంటి సందేశాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ఉచిత కానుకల మాటున మోసం..ఎయిర్‌టెల్ పేరుతో వస్తున్న లింక్‌లకు ఆ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు. గుర్తుతెలియని లింక్‌లను తెరిస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాల సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరే ప్రమాదం ఉందన్నారు. ఉచిత నగదు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని తెలిపారు.

వైరా నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి : వెలుగుల పండుగ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు.దీపావళి అనేది కేవలం దీపాలు వెలిగించి సంబరాలు చేసుకునే పండుగ మాత్రమే కాదని, మనిషిలోని అహంకారం, అసూయ, ద్వేషం, చెడు ఆలోచనలను తొలగించుకొని ప్రేమ, మానవత్వం, ధర్మం, సత్యం అనే సద్గుణాలను ఆచరించాలనే గొప్ప సందేశాన్ని అందించే పర్వదినమని తెలిపారు. శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికిన ఆనందోత్సవాలకు దీపావళి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, నూతనోత్సాహం నింపాలని, ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, సోదరభావం, ఐకమత్యం మరింత బలోపేతం కావాలని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు.వైరా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, పేద ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి దీపావళి పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

జానకి నగర్‌లో వైభవంగా శ్రీ కాళికాదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు

మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు,హోమాలు.

పెద్ద సంఖ్యలో పాల్గొననున్న భక్తులు

సూర్యాపేట : దీపావళి పండుగను పురస్కరించుకొని చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయం వద్ద మూడు రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో ఈ జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

జంబులధరి గ్రామంలో గ్రామ పంచాయతీ, వీఓ భవనాల నిర్మాణాలకు భూమి పూజ



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7,(ప్రజా జ్యోతి) గ్రామీణ ప్రాంతా ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని జంబులధరి గ్రామ పంచాయతీ పరిధిలో నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవన నిర్మాణ పనులకు శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చే స్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలనా సే వలు అందించడంతో పాటు, గ్రామస్థాయి సంస్థలు మరింత బలోపేతం కావడానికి నూతన భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మంజూరైన అభివృద్ధి పనుల ను సంబంధిత అధికారులు వేగవంతం చేసి, నిర్దేశిత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు.అదేవిధం గా రైతులకు ఎంతో ఉపయోగకరమైన పొలం బాట పనులను కూడా ఆదిలాబాద్ నియోజకవర్గంలో దశలవారీగా చేపట్టను న్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, రైతుల పొలాలకు రవాణా సౌకర్యం కల్పించడం తన ప్రాధాన్యత ల్లో ఒకటని తెలిపారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం

టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..

వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శు క్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. 1969లో నక్సల్బరి ఉద్యమంతో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఎందరో

గత కొన్ని రోజులుగా కాగజ్ నగర్ పట్టణం లోని సర్ సిల్క్ కాలనీ కోసిని,కోయవాగు, చింతగూడ, ప్రజలకు

నోటీసులు ఇచ్చి 7 రోజుల్లోగా ఇండ్లు ఖాళీ చెయ్యాలని ఆదేశాలు ఇవ్వడంతో తీవ్ర బయందోళనకు గురవుతున్న ప్రజలు

ప్రజలతో సమావేశమై మీకు అండగా నేనున్నాను మీ ఇంటికి గాని, మీ వాకిలి వద్దకు కూడా ఎవ్వరు రాకుండా చూసుకొని బాధ్యత నాది:బిబి

మీరందరూ ఎలాంటి భయం లేకుండా సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోండి ఓదార్చి ధైర్యం కల్పించిన సిర్పూర్(టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప:



నవంబర్ 7,సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగ జ్నగర్ మండలం పట్ట ణంలో సర్ సిల్క్ కాలనీ కోసిని, కోయవాగు చింతగూడ తదితర ప్రాంతాల ప్రజలుకు అధికారులు నోటీసులు అందజేసి 7 రోజుల్లో ఇండ్లు ఖాళీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని సిర్పూర్(టి)మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు.ఆ గ్రామాల ప్రజలతో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమావేశమై మీకు అండగా నేనున్నాను అంటూ ఓదార్చారు. అనంతరం ధైర్యంతో ఉండాలని సూచించారు.మీ ఇంటికి గాని, మీ వాకిలి వద్దకు కూడా ఎవరు రాకుండా చూసుకునే బాధ్యత నాది! మీరందరూ ఎలాంటి భయం లేకుండా,ఆందోళన చెందకుండా దీపావళి పండుగను సంతోషంతో ఘనంగా జరుపు కోవాలని మనస్ఫూర్తి గా తెలియజేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయా ప్రాంతాల ప్రజలతో సమావేశమై వారితో మాట్లాడుతూ మీ ఇళ్ల జోలికి ఎవరూ రాకుండా నేను చూసు కుంటానని అన్నారు. కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా దీపావళి పండుగ జరుపు కోవాలని సూచించారు. ఆ ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భరోసా ఇచ్చారు.

భాగ్యనగర్ తండాలో పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యం

వర్షాల నేపథ్యంలో వ్యాధుల నివారణకు గ్రామవ్యాప్తంగా బ్లీచింగ్ చల్లింపు..

ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం:

సర్పంచ్ బానోత్ హీరాలాల్

కారేపల్లి : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పారిశుధ్య పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, ప్రజారోగ్య పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాల అనంతరం ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామంలో నిరంతరం పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, నంద, రమేష్, రాందాస్, గణేష్, రాధా, లకన్, రాకేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.